గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఎస్.రవికుమార్

సివిల్ మిస్సిలేనియస్ అప్పీలు నెం.24/ 2016

–

**తీర్పు:**

IX అదనపు జిల్లా న్యాయమూర్తి,పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు, యొక్క ఏ.ఎస్.నెం.71/2015 లోని ఐ.ఏ.నెం.1314/2015లో తేది.14-12-2015 నాటి ఉత్తర్వుకు వ్యతిరేకంగా ఈ అప్పీలు దాఖలు చేయబడినది.

2. దావా-షెడ్యూల్ ఆస్తి యొక్క శాంతియుత స్వాధీనము మరియు అనుభవించుటలో జోక్యము చేయుట నుండి, ప్రత్యేకించి దావా-షెడ్యూల్ ఆస్తి యొక్క ఏ భాగములోనూ కరెంటు టవరు ఏర్పాటు చేయుట నుండి ప్రతివాదులు – అప్పీలుదారు మరియు ప్రతివాదులు నెంబరులు . 6 మరియు 7లను నిరోధించుచూ శాశ్వత నిషేధ ఉత్తర్వు కొరకు ఇందలి మొదటి ప్రతివాది ఓ.ఎస్.నెం.69/2012ను దాఖలు చేసెను, మరియు దావా పెండింగులో ఉండగా వాది మృతి చెందెను మరియు అతని వారసులుగా వాది నెంబలు. 2 నుండి 5లు చేర్చబడినారు, వారు ప్రస్తుత ప్రతివాదులు నెంబరులు .2 నుండి 5. విచారణ కోర్టు సాక్ష్యమును పరిగణించి, తేది.06-11-2015 తీర్పు ద్వారా దావాను కొట్టివేసినది.దానినే ప్రశ్నించుచూ, వాదులు –ప్రతివాదులు నెంబరులు.2 నుండి 5 లైనటువంటి వారు ఏ.ఎస్.నెం.71/2015 దాఖలు చేసెను. మరియు ఆ దావాలో, అప్పీలు పెండింగులో ఉండగా, తాత్కాలిక నిషేధ ఉత్తర్వును కోరుతూ ఐ.ఏ.నెం.1314/2015 దాఖలు చేసెను.అప్పీలు పరిష్కరించబడు వరకు, ఏ విధంగానూ ప్రత్యేకించి టవరు నిలబెట్టుట మరియు తీగలు ఏర్పాటు చేయుట నుండి, దావా షెడ్యూల్ ఆస్తిలో, జోక్యము చేసుకొనుట నుండి, అప్పీలుదారుడు, మరియు ప్రతివాదులు నెంబరులు. 6 మరియు 7లను నిరోధించుచూ, రికార్డులోని సాక్ష్యమును పరిగణించిన మీదట విద్యావంతులైన IX అదనపు జిల్లా న్యాయమూర్తి, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు వద్ద, తాత్కాలిక నిషేధ ఉత్తర్వును అనుమతించెను. ఈ ఉత్తర్వును ప్రశ్నించుచూ ప్రస్తుత అప్పీలును దాఖలు చేసెను.

3. 60 కిలోమీటర్ల వరకు విద్యుత్ లైన్లలను వేయుట మరియు టవర్లను నిలబెట్టుట

వంటి పనులు 94% పూర్తి ఐనట్లుగా గాను, మరియు 100 మీటర్ల పొడవు టవర్లు ఏర్పాటు చేయవల్సియున్నదనియు ఇచ్చిన అప్పీలుదారుని నివేదికను పరిగణించుచూ, తేది.18-01-2016న నిషేధ ఉత్తర్వు యొక్క మధ్యంతర నిలుపుదలను ఈ కోర్టు ఇచ్చెను.

4. వాదులైన , ప్రతివాదులు నెంబరులు.2 నుండి 5లు నోటీసులు స్వీకరించి యున్నప్పటికీ, వ్యక్తిగతంగా గాని లేక ఏ న్యాయవాది ద్వారా గాని హాజరు కాలేదు.

5. విద్యావంతులైన అప్పీలుదారుల వాదనలను విన్నారు.

6. మిగతా పనులు కూడా పూర్తయినవనియు , మరియు అన్ని టవర్లు వేయబడినవనియు, మరియు వాస్తవానికి వాది కూడా, వారికి జరిగిన నష్టానికి వారు పరిహారమును తీసుకున్నారనియు మరియు వాదులు, అసలు అప్పీలునే ఉపసంహరించుకొను ప్రక్రియలో ఉన్నారనియు, నివేదించబడినది.

7. తేది.14-12-2015 నాటి సవాలు చేయబడిన ఉత్తర్వుతోపాటు సాక్ష్య పత్రములను కేసు పరిశీలించినాను.దావా- షెడ్యూల్ అస్థిగా ఉన్న వాది యొక్క భూమిలో, టవర్లు నిలబెట్టుట మరియు కరెంటు లైన్లను వేయుట నుండి ప్రతివాదులను నిరోధించుచూ, శాశ్వత నిరోధ ఉత్తర్వు కొరకే అసలు దావా, మరియు ఇరు కక్షిదారుల సాక్ష్యము అనగా మౌఖిక మరియు సాక్ష్యము పత్రములు రెండింటిని పరిగణించిన మీదట, వాదులు శాశ్వత నిరోధ ఉత్తర్వు కొరకు అర్హులు కారనియు మరియు భారత టెలిగ్రాఫ్ చట్టం, సెక్షన్ 10 (డి) మరియు ఎలక్ట్రిసిటీ చట్టం, సెక్షన్ 16 క్రింద పరిహారమును మాత్రమే కోరవచ్చునని విచారణ కోర్టు నిర్ణయించినది, కానీ ఫస్ట్ అప్పీలు కోర్టు ఈ అంశములను పరిశీలించక, వాది యొక్క నివేదనలపై ప్రచరితమై అప్పీలు పరిష్కారము పెండింగులో ఉండగా తాత్కాలిక నిషేధ ఉత్తర్వు ఇచ్చెను. విశిష్టతలపై నిరోధ ఉత్తర్వు కొరకు వాదులు అర్హులు కారని నిర్ణయించి నప్పుడు, అప్పీలు తాత్కాలిక నిరోధ ఉత్తర్వు ఇచ్చుట ఆదేశింపదగినది కాదు, మరియు ఎటువంటి తాజా ప్రాధమిక సాక్ష్యము లేకుండా గానే, ఫస్ట్ అప్పీలు కోర్టు తాత్కాలిక నిషేధ ఉత్తర్వు ఇచ్చినది.తదుపరి, వారు ఎదుర్కొన్నా నష్టము కొరకు పరిహారము పొంది యుండి, మరియు అప్పీలునే ఉపసంహరించుకొను ఆలోచనలో ఉండగా, అప్పీలు అపరిష్కృతముగా ఉండగా, తాత్కాలిక నిరోధ ఉత్తర్వును కొనగించుటలో అర్థం లేదు.

8. ఈ  కారణముల రీత్యా, తేది.14-12-2015 నాటి సవాలు చేయబడిన ఉత్తర్వు రద్దు చేయబడినది మరియు అప్పీలు అనుకూలంగా పరిష్కరించబడినది.

9.  ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగులో ఉన్నట్లైతే అవి ముగించబడినవి. ఖర్చులు లేవు.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

**ఎస్. రవి కుమార్, న్యాయమూర్తి**

19 ఏప్రిల్,2016ఎంఏఆర్